క్లుప్తంగా

నేడు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

జూలపల్లి: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా మంగళవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ స్వర్ణ తెలిపారు.

కుంట కబ్జాపై ఫిర్యాదు

జూలపల్లి: వడ్కాపూర్‌లో గతంలో ఉన్న కొమటి కుంట ఆక్రమణకు గురయ్యిందని గ్రామ ముదిరాజ్ సంఘ నాయకులు సోమవారం అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌కు వినతిపత్రం అందజేశారు. కుంటను ఆక్రమించడంతో ముదిరాజ్ సంఘ సభ్యులు ఉపాధి కోల్పోవాల్సి వస్తోందని వాపోయారు. స్వామి, జెట్టి సతీశ్, శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులున్నారు.

నెలకు రూ.10వేల జీతమివ్వాలి

సుల్తానాబాద్: మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు నెలకు రూ.10వేల జీతమివ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేశ్, ఉపాధ్యక్షుడు ఓదెల రమేశ్, లీలావతి, స్రవంతి, రచన, రత్నమాల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

జ్యోతినగర్: కార్పొరేషన్ మూడో డివిజన్ అన్నపూర్ణకాలనీలో సీసీ రోడ్డు పనులకు సోమవారం కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ భూమిపూజ చేశారు. డివిజన్ అభివృద్ధిలో భాగంగా రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశామన్నారు. బొంతల రాజేశ్, ఆసిఫ్ పాషా, ఈదునూరి మల్లేశ్, లంబు కిషన్‌రెడ్డి, రవి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి చాటేందుకే ఆందోళన

రామగుండం: రైతాంగానికి అన్ని రకాల ఆర్థిక భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై స్థానిక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అధిష్టానం వద్ద తన ఉనికిని చాటుకునేందుకు ఆందోళనలకు తెర లేపారని కాంగ్రెస్ ప్రతినిధులు ఆరోపించారు. సోమవారం అంతర్గాం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. పెంద్రు హన్మాన్‌రెడ్డి, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, ఉరిమెట్ల రాజలింగం, పూదరి సత్తయ్యగౌడ్, మద్ది తిరుపతిగౌడ్, అప్పాల రాజేందర్, గుంట లక్ష్మణ్, కొమురయ్య, ఆముల శ్రీనివాస్, కొరండ్ల రవీందర్‌రెడ్డి, జూల లింగయ్య, దారవేణి ప్రశాంత్, గొర్రె చందు తదితరులున్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి గ్రామంలో సోమవారం ఎంపీడీవో ఎంఏ అలీం క్షేత్రస్థాయిలో పర్యటించారు. వ్యక్తిగత పశువుల పాకలు, ఇంకుడు గుంతలు, ట్యాంకుల క్లోరినేషన్, ఉపాధి కూలీల పని స్థలాలు తదితర విభాగాలను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్ సునంద తదితరులున్నారు.

నిరుపేదలను ఆదుకోవాలి

రామగుండం: అంతర్గాం టీటీఎస్‌లో కొన్నేళ్లుగా టెక్స్‌టైల్ క్వార్టర్లలోనే నివసిస్తున్నామని, తమకు అధికారికంగా ప్రభుత్వపరంగా ఇంటి పన్ను, కుళాయి బిల్లు మంజూరు చేసి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని బర్మా, శ్రీలంక, కాందీశీకుల కుటుంబాలు కోరాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో బర్మా, శ్రీలంక, కాందీశీకుల సంక్షేమ సంఘం ప్రతినిధి రవీందర్ వినతిపత్రం అందజేశారు.

నూతన విద్యావిధానం అమలు చేయొద్దు

గోదావరిఖనిటౌన్: నూతన జాతీయ విద్యావిధానం అమలు చేయొద్దని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం అందజేశారు. రేణికుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు చేస్తే యూజీసీ నిధులు వస్తాయని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. నాయకులు ఆర్నకొండ సాయి, ఆజాద్, గాజుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులకు అవగాహన సదస్సు

పాలకుర్తి: పాలకుర్తి రైతు వేదికలో మండల పరిధిలోని రైతులకు యాసంగి వరిలో నూతన రకాలు, వాటి ప్రాముఖ్యం, పత్తి సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై మంగళవారం ఉదయం 9.30 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు.

షీ టీంను సద్వినియోగం చేసుకోవాలి

కమాన్‌పూర్: విద్యార్థులు లైగింక వేధింపులకు పాల్పడితే షీ టీంను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఏఎస్సై మల్లన్న, సభ్యురాలు స్నేహలత అన్నారు. గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీంపై సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.

గాలికుంటు నివారణ టీకా వేయించాలి

ఎలిగేడు: పశువులకు గాలికుంటు నివారణ టీకాను తప్పక వేయించాలని మండల వెటర్నరీ వైద్యురాలు ఝాన్సీ అన్నారు. సోమవారం ముప్పిరితోటలో పశువులకు గాలికుంటు నివారణ టీకాను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేశారు.

పోలీస్ అమరులకు ఘన నివాళి



బాబు సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న సీఐ ప్రసాద్‌రావు, పోలీస్ సిబ్బంది



మంథని: అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న మంథని సీఐ రాజు, ఎస్‌ఐ రమేశ్ తదితరులు

యైటింక్లయిన్‌కాలనీ: పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు సోమవారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళి అర్పించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన కురుసం బాబు 1999 సంవత్సరంలో దొబ్బలపాడు వాగు వద్ద మావోయిస్టులు పేల్చిన ల్యాండ్ మైన్ సంఘటనలో మరణించారు. ఆర్ఎస్సై సంజీవ్‌రెడ్డి, పీసీ లక్ష్మీరాజ్యం, ఏఆర్‌పీ రవికుమార్ మృతిచెందారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ ముందు నిర్మించిన కురుసం బాబు సమాధి వద్ద సీఐ ప్రసాద్‌రావు, ఎస్సై అహ్మదుల్లా, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, సిబ్బంది నివాళి అర్పించారు. ప్రవీణ్, కనకయ్య, భార్గవ్, రాంచందర్, వెంకటేశ్ పాల్గొన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో ఈవీఎస్ ఎన్‌జీవోఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు ర్యాలీ ప్రారంభించారు. ఎన్‌జీవోఎస్ చైర్మన్ మహేశ్, గోదావరిఖని టూటౌన్ పోలీస్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంథని: మంథనిలో స్టేషన్ ఎదుట ఉన్న అమరవీరుల స్మారక స్తూపం వద్ద నివాళి అర్పించారు. ప్రజారక్షణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగం వృథా కాదని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని మంథని సీఐ రాజు, ఎస్‌ఐ రమేశ్ అన్నారు.
కమాన్‌పూర్: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సుభాన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఎస్సై ప్రసాద్ సన్మానించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కృషి



క్యాంటిన్ ప్రారంభిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన సాయి మారుతి ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయంలో 62 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన విప్ లక్ష్మణ్‌కుమార్, మార్కెట్ చైర్మన్ రూప్లానాయక్‌కు గ్రామ మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి లింగయ్య ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. వారితోపాటు మార్కెట్ వైస్ చైర్మన్ లింగయ్యను గజమాలతో సన్మానించారు. మాజీ ఎంపీపీ కొడారి అంజన్న, గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, సోగాల తిరుపతి, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, దేవి జనార్దన్, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశంగౌడ్, కాంపెల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ధాన్యం కొనుగోళ్లు

పెద్దపల్లిరూరల్: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం సహకార శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమావేశమై సమీక్షించారు. పెద్దపల్లి, ధర్మారం, శ్రీరాంపూర్, ఓదెల మండలాల్లో 101 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఆరా తీశారు. నిబంధనల మేరకు కొనుగోళ్లు జరగాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం శుభ్రం చేసేందుకు అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లా సహకార అధికారి శ్రీమాల, విండో కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, అధికారులు పాల్గొన్నారు.

వర్షానికి తడిసిన ధాన్యం



సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని వేరు చేస్తున్న రైతు

సుల్తానాబాద్: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం ఆలస్యం కావడంతో.. వర్షానికి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో పోసిన ధాన్యం తడిసిందని రైతులు ఆరోపిస్తున్నారు. సోమవారం ఒక్కసారిగా వర్షం కురవడంతో హార్వెస్టర్ ద్వారా వరి కోసిన రైతులు మార్కెట్‌కు ధ్యాన్యం తీసుకొచ్చి ఆరబెట్టుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు. గట్టెపల్లి, నీరుకుల్ల, సుల్తానాబాద్, కదంబాపూర్ గ్రామ రైతులు సుల్తానాబాద్ సమీపంలో వ్యవసాయ భూములుండడంతో.. అమ్మకానికి ధాన్యాన్ని మార్కెట్‌కు తరలిస్తుంటారు. ఈనెల 14 నుంచి మార్కెట్‌కు వరి ధాన్యాన్ని తెచ్చి ఆరబోసుకుంటున్నట్లు రైతులు తెలిపారు. కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో తడిసినట్లు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను వేడుకుంటున్నారు.

టార్పాలిన్ సరఫరాలో ఆలస్యం

టార్పాలిన్లు జిల్లా కేంద్రం నుంచి కొనుగోలు కేంద్రానికి రాకపోవడంతో రైతులకు సరఫరా చేయలేదని వాదన ఉంది. వర్షం కురిసి బందయిన తర్వాత మినీ వ్యాన్‌లో టార్పాలిన్లు మార్కెట్‌కు వచ్చి దించుకున్నారు. నిర్వాహకులు టార్పాలిన్ ఎలా ఇస్తారని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తేమ శాతం రావడానికి రైతులు మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకొచ్చి ఆరబోసుకుంటున్నారని, కేంద్రం ప్రారంభించిన తర్వాత తేమ శాతం వస్తే టోకెన్స్ ఇచ్చి సీరియల్ ప్రకారంగా జోకుతామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బూర్గు సంతోష్‌కుమార్ తెలిపారు. అనుమతి లేకుండా పోయడం సరికాదని అన్నారు. టార్పాలిన్లు ధాన్యంపై కప్పుకోవాలని సూచించారు.

గంజాయి పట్టివేత

మంథని: మంథనిలోని బస్సు డిపో సమీపంలో 91 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్‌ఐ రమేశ్ తెలిపారు. సోమవారం అందిన సమాచారం మేరకు ఓ వ్యక్తి గంజాయి కల్గి ఉన్నాడని బస్సు డిపో సమీపంలో మాటు వేయగా.. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తి బ్లాక్ కవర్‌తో తమని చూసి పారిపోతుండగా పట్టుకున్నట్లు చెప్పారు. కవర్‌ను పరిశీలించగా.. ఎండిపోయిన ఆకులు, పువ్వులు ఘాటైన వాసన వచ్చిందన్నారు. సదరు వ్యక్తిని ప్రశ్నించగా.. గంజాయిగా తేలిందన్నారు. మంథనిలోని పోచమ్మవాడకు చెందిన కుడుదుల సూర్యవర్ధన్‌గా గుర్తించినట్లు చెప్పారు. కొన్ని రోజులుగా తైడల సురేశ్, పెండ్యాల సునీల్, ఆసంపల్లి తరుణ్, లక్క రవివర్మ గంజాయికి అలవాటు పడి సేవిస్తున్నారన్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్‌లో కార్తీక్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి స్థానిక శ్రీపాదకాలనీలో గంజాయి తాగడానికి నలుగురు స్నేహితులతో కలిసి వెళ్దామనుకునే క్రమంలోనే పక్కా సమాచారంతో పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సుల్తానాబాద్‌రూరల్: సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం.. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటకు చెందిన తండ్రీకొడుకులు మధునయ్య, మహేశ్ కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లి పెద్దపల్లి వైపు వెళ్తున్న క్రమంలో భూపతిపూర్ వద్ద వెనక నుంచి గుర్తుతెలియని లారీ ఢీకొట్టింది. మధునయ్య కాలు విరగగా, మహేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సెక్యూరిటీ గార్డుకు అభినందన

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో పది రోజుల క్రితం తులంన్నర బంగారు గొలుసు పోగొట్టుకున్న మహిళకు సోమవారం సెక్యూరిటీ గార్డు స్వామి నిజాయితీగా అప్పగించారు. సూపరింటెండెంట్ శ్రీధర్, ఆర్ఎంవో రవీందర్ తదితరులు స్వామిని అభినందించారు.

మహాసభలను జయప్రదం చేయండి

జ్యోతినగర్: సీపీఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి రామాచారి అన్నారు.

వ్యక్తి అదృశ్యం

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్లో సోమవారం పోలీసులు వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. పోతనకాలనీకి చెందిన మంథని రాజయ్యకు ముగ్గురు కుమారులున్నారు. చిన్న కుమారుడైన ప్రవీణ్‌కుమార్(29) 2ఇంక్లైన్ మైన్‌లో సింగరేణి ఉద్యోగం చేస్తున్నాడు. 3నెలల క్రితం గోదావరిఖనికి చెందిన అమ్మాయితో ఎంగేజ్‌మెంట్ కాగా.. ఈనెల 20న బంధువుల్లో ఒకరు మరణించగా రాజయ్య తన భార్యతో కలిసి వెళ్లి సోమవారం వచ్చేసరికి ఇంట్లో ఉన్న కుమారుడు కనిపించలేదు. అతడికి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోంది. రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రసాద్‌రావు తెలిపారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

సుల్తానాబాద్: ప్రమాద సమయంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడొచ్చని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రోహిణి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు కార్డియో పల్మోనరీ రిస్పిటేషన్(సీపీఆర్)పై అవగాహన సదస్సు నిర్వహించారు.

బాధ్యతలు స్వీకరణ

సుల్తానాబాద్: సుల్తానాబాద్ జూనియర్ సివిల్ కోర్టుకు నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది దూడం ఆంజనేయులును నియమిస్తూ ప్రభుత్వ న్యాయ కార్యదర్శి రేండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేయగా.. సోమవారం దూడం ఆంజనేయులు బాధ్యతలు చేపట్టారు. జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

ఏఈగా అశోక్

కమాన్‌పూర్: మండల ఎన్పీడీసీఎల్ ఏఈగా నాల అశోక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏఈగా పని చేసిన రాజేంద్రకుమార్ ఓదెల మండలం పొత్కపల్లికి బదిలీ కాగా.. జూలపల్లిలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న అశోక్‌ను కమాన్‌పూర్‌కు బదిలీ చేశారు.

ధర్మారం సబ్ డివిజన్ ఏడీఈగా విజయ్‌గోపాల్‌సింగ్

ధర్మారం: ధర్మారం ఎన్పీడీసీఎల్ సబ్ డివిజన్ ఏడీఈగా విజయ్‌గోపాల్‌సింగ్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేసిన ఏడీఈ కనకయ్య పెద్దపల్లి హెచ్‌పీమీటర్ సెక్షన్‌కు బదిలీ కాగా.. మంథనిలో పని చేసిన విజయ్‌గోపాల్‌సింగ్ ధర్మారంకు బదిలీపై వచ్చారు.

పద్మశాలీ సంఘం కార్యదర్శిగా లక్ష్మణ్

కరీంనగర్ కార్పొరేషన్: తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడుకు చెందిన గ్యాజంగి లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈమేరకు పద్మశాలీ సంఘం తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు కామర్తం మురళి, ప్రధాన కార్యదర్శి రామచంద్ర చేతుల మీదుగా సోమవారం నియామక పత్రం అందుకున్నారు. నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అయోడిన్‌పై అవగాహన

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అయోడిన్ లోపం వల్ల కలిగే దుష్ప్రభావాలపై మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి అవగాహన కల్పించారు. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. హెచ్‌వీ వసంత, విశ్వప్రసాద్, అధ్యాపకులున్నారు.
ఎలిగేడు: అయోడిన్ ఉన్న ఉప్పును వాడితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

చదువులో వెనుకబడిన బాలికలపై దృష్టి సారించాలి



బాలికలతో మాట్లాడుతున్న ఎంపీడీవో సురేశ్

ముత్తారం: ముత్తారంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం ఎంపీడీవో సురేశ్ సందర్శించారు. కేజీబీవీలో వంటలను పరిశీలించారు. బాలికలకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యనందించాలని అధ్యాపకులకు సూచించారు. తరగతి గదులను పరిశీలించారు. బాలికలతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే చెప్పాలన్నారు. వెనుకబడిన బాలికలపై ప్రత్యేక దృష్టి సారించి మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని సీఆర్టీలకు సూచించారు. ప్రత్యేక అధికారి స్వప్న, సీఆర్టీలున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు ఎస్.శ్వేతశ్రీ, డి.ప్రియదర్శిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థినులను అభినందించారు. ఈనెల 20న కరీంనగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 18 సంవత్సరాల బాలికల విభాగంలో శ్వేతశ్రీ, ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 14 సంవత్సరాల బాలికల విభాగంలో జరిగిన ఫుట్‌బాల్ ఎంపికలో డి.ప్రియదర్శిని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. క్రీడల్లో ముందువరుసలో ఉంటామని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ షౌరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా ఖేలో ఇండియా రాష్ట్ర జట్టుకు ఎంపికైన శ్రీలక్ష్మిని అభినందించారు. మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర ఖోఖో పోటీల్లో పాల్గొంటుందన్నారు.
మంథని: గోదావరిఖని ఆర్‌సీవోఏ క్లబ్‌లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో మంథని జేఏపీ షోటోకాన్ కరాటే విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు తెలిపారు. అండర్–14 విభాగంలో వడ్లకొండ శ్రీనిత, 17 విభాగంలో తోట హాసిని, రాగుల సహస్ర, బేరా ఆదిత్యతేజ, పొట్ల శ్రావణ్‌కుమార్, డుల్ గచ్ దేవాన్ష్, నివాస్, రంగు శ్రీచరణ్ ఎంపికైనట్లు చెప్పారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



ఓదెల: రూపునారాయణపేట నుంచి జమ్మికుంటకు మానేరుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గాను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో మానేరు వంతెనకు రూ.80కోట్లు మంజూరయ్యాయని ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, నాయకులు ఉడిగె సదయ్య, పాకాల కరుణాకర్‌రెడ్డి, ఆకుల మహేందర్, శ్రీనివాస్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.



జూలపల్లి: నాగులపల్లె నుంచి భూపాలపట్నం వెళ్లే దారిలో వర్షాలకు మట్టి కొట్టుకుపోయి పెద్ద గుంత ఏర్పడగా.. గురువారం సాక్షిలో ప్రచురితమైన ప్రమాదకరంగా రోడ్డు పక్కన గుంత కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే మొరం పోసి గుంతను పూడ్చారు.

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 97053 46608

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

పెండింగ్ సమస్యలపై పోరాటం



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలపై ఐఎన్‌టీయూసీ పోరాటం చేస్తోందని సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి అన్నారు. సోమవారం ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఓసీపీ–3 ఎస్అండ్‌డీ సెక్షన్‌లో గేట్ మీటింగ్ నిర్వహించారు. నాయకులు అక్రం, సంపత్‌రెడ్డి, మార్కండేయ, కొంగర రవీందర్, సత్యనారాయణ, అనంతరాములు, బర్ల రవీందర్, చంద్రమౌళి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సంబంధాలతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: పారిశ్రామిక సంబంధాలు పెంచుకుంటే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో కోడ్ ఆఫ్ డిసిప్లేన్, ఇండస్ట్రియల్ రిలేషన్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్, నాయకులు ఆరెల్లి పోశం, మడ్డి ఎల్లాగౌడ్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఎస్ఓటూ జీఎం ఆంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీ సందర్శన



పరిశీలిస్తున్న జీఎం రవికుమార్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని ఓసీపీ–5 ప్రాజెక్టును క్వాలిటీ జీఎం అయినాల రవికుమార్ సోమవారం సందర్శించారు. ప్రాజెక్టు క్వారీ ఏరియా, కన్వేయర్ బెల్ట్ ఫీడర్స్, సీఎస్పీ, పని స్థలాలను పరిశీలించారు. బొగ్గు నాణ్యత ప్రమాణాలు పెంచేలా పలు సూచనలు చేశారు. రీజియన్ క్వాలిటీ జీఎం భైద్యా, ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, క్వాలిటీ డీజీఎం సాయిప్రసాద్, ప్రాజెక్టు అధికారి కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలి

రామగిరి: సింగరేణి సంస్థలో ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. కార్పొరేట్ సర్వే విభాగం జీఎం ఎండీ జైనుల్లాబద్దీన్ ఈనెలఖారున విరమణ పొందనుండగా.. సోమవారం జీఎం కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానం చేశారు. ఎస్ఓటూ జీఎంలు రఘుపతి, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

రామగిరి: సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ అన్నారు. సోమవారం ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో ఆర్జీ–3, ఏపీఏ ఏరియా ప్రాతినిధ్య సంఘాల నూతన కమిటీల పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జీఎం ఎన్.సుధాకర్‌రావు మొక్కను అందించి స్వాగతం పలికారు. ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి నూతన కమిటీ సభ్యులను పరిచయం చేశారు. కొలిపాక నాగేశ్వరరావు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ

గోదావరిఖని: సింగరేణిలో ఒకేసారి పెద్ద మొత్తంలో బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌గా పదోన్నతి కల్పిస్తూ సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం సోమవారం ఆదేశాలు జారీ చేశారు. సంస్థలో పని చేస్తున్న 2,349 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం ఉత్తర్వులిచ్చింది. అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. మంగళవారం ఏరియాలవారీగా అర్హత పొందిన బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్‌గా క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయనున్నారు. ఏడాదిలో 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబర్ 1 నుంచి ఈ ఉత్తర్వులు అమలు కానున్నాయి. రామగుండం రీజియన్‌లోని ఆర్జీ–1 ఏరియాలో 552 మంది, ఆర్జీ–2లో 50 మంది, ఆర్జీ–3లో 12 మంది, ఏపీఏలో 218 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

సన్మానం

కాల్వశ్రీరాంపూర్: కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన వైస్ చాన్సలర్ దండ రాజిరెడ్డిని కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ సోమవారం హైదరాబాద్‌లోని ఉద్యానవన శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛమందించి శాలువా కప్పి సన్మానించారు. వీసీగా ఇటీవల నియామకమైన దండ రాజిరెడ్డి స్వగ్రామం కునారం కావడం తమకెంతో సంతోషంగా ఉందని సారయ్యగౌడ్ అన్నారు. కూనారం మాజీ ఎంపీటీసీ, న్యాయవాది మార కిషోర్, వ్యవసాయ శాఖ ఏడీ కృష్ణారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

భద్రతను విస్మరిస్తే మనుగడకే ప్రమాదం

పాలకుర్తి: భద్రత అనేది నిత్య జీవితంలో ఒక భాగమని, భద్రతను విస్మరిస్తే మనుగడకే ప్రమాదమని కేశోరాం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశికహరి అన్నారు. బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలోని మైన్స్ విభాగంలో నిర్వహించిన జాతీయ గనుల భద్రత వారోత్సవాల ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల భద్రత అంశంపై వ్యాసరచన, నినాదాలు పోటీలు నిర్వహించగా.. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సిమెంట్ ఫ్యాక్టరీలకు చెందిన ప్రతినిధుల బృందం మైన్స్‌ను పరిశీలించారు.